ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 20.05.2024 సమయం : 1230 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికల ఐదో విడత పోలింగ్ ఈరోజు జరుగుతోంది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని 49 నియోజకవర్గాల్లో ఈరోజు ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు.
2. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైస్ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. ప్రధానమంత్రి నరేంద్రమోది, విదేశాంగ మంత్రి జైశంకర్ ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.
3. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర మంత్రి మండలి సమావేశం సచివాలయంలో జరుగుతుంది.
4. నైరుతి రుతుపవనాలు మాల్దీవ్స్, దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రంలో ప్రవేశించాయి. ఈ నెల 31వ తేదీన కేరళలో అడుగుపెట్టవచ్చని వాతావరణ శాఖ తెలిపింది.

5TH PHAZE ELECTION

లోక్సభ ఎన్నికల ఐదో విడత పోలింగ్ ఈరోజు జరుగుతున్నది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని 49 నియోజకవర్గాల్లో ఈరోజు ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్లో 14 నియోజకవర్గాల్లో, మహారాష్ట్రలో 13 స్థానాల్లో, పశ్చిమ బెంగాల్లో ఏడు స్థానాల్లో, ఒడిశా, బీహార్ రాష్ట్రాల్లో ఐదేసి నియోజకవర్గాల్లో, జార్ఖండ్లో మూడు నియోజకవర్గాల్లో, కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్ము కాశ్మీర్, లద్దాఖ్లలో ఒక్కొక్క స్థానంలోనూ పోలింగ్ కొనసాగుతున్నది. ఒడిశాలో 35 శాసనసభ నియోజకవర్గాల్లో రెండో దశ పోలింగ్ కూడా ఈరోజే జరుగుతున్నది. ఉదయం ఏడు గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు సాగుతుంది. 12 గంటల వరకు అందిన సమాచారాన్ని అనుసరించి పశ్చిమబెంగాల్ లో 33 శాతం, ఉత్తర ప్రదేశ్ లో 28, జార్ఖండ్ 26, లద్దాక్ 28, జమ్మూ కాశ్మీర్, ఒడిషా, బీహార్ లలో 21 శాతం, మహారాష్ట్రలో సుమారు 16 శాతం ఓట్లు పోలయ్యాయి. పలు రాష్ట్రాల్లో ఓటర్లు బారులు తీరి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేసేందుకు వేచి చూస్తున్నారని మా విలేఖరి తెలియజేశారు. యువ ఓటర్లలోను, మహిళల్లోనూ ఉత్సాహం వెల్లివిస్తుందని పేర్కొన్నారు. అయిదో దశ పోలింగ్లో 695 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ముఖ్యంగా బిజెపి నాయకులు, కేంద్ర మంత్రులు రాజ్నాథ్ సింగ్, పియూష్ గోయల్, స్మృతి ఇరానీ, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, కె.ఎల్ శర్మ, నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఉమర్ అబ్దుల్లా, రామ్ విలాస్ పాశ్వాన్ పార్టీకి చెందిన చిరాగ్ పాశ్వాన్ పోటీలో ఉన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 379 లోక్సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. సగటున 65% మంది ఓట్లు హక్కు వినియోగించుకున్నారు.

ఎన్.ఎస్.డి.

PM-APPEAL

నేటి ఓటింగ్లో పాల్గొనేవారు తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకుని కొత్త రికార్డు సృష్టించాలని సీనియర్ బిజెపి నాయకులు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మహిళలు యువ ఓటర్లు రాజ్యాంగపరంగా తమకు లభించిన ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని సామాజిక మాధ్యమంలో కోరారు. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో 49 లోక్సభ స్థానాలకు ప్రస్తుతం ఐదో విడత పోలింగ్ జరుగుతున్నది.

ఎన్.ఎస్.డి.

POLL CAMPAIGNING

వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో లోక్ సభ ఎన్నికల మిగతా రెండు దశల ఎన్నికలకు ప్రచారం ఉధృతంగా సాగుతోంది. వివిధ పక్షాలకు చెందిన సీనియర్ నాయకులు సుడిగాలి పర్యటనలు జరుపుతూ, బహిరంగ సభల్లోను, రోడ్ షోల్లోను పాల్గొని, అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తున్నారు. ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోది ఈరోజు ఒడిషా, పశ్చిమ బెంగాల్ లలో పలుచోట్ల ప్రచారం చేస్తున్నారు. ఒడిషాలో పూరీలో మోది రెండు కిలోమీటర్ల పొడవున రోడ్ షో నిర్వహించారు. పారిశ్రామిక నగరమైన అన్ గుల్ లో బహిరంగ సభలో ప్రసంగించారు. ఒడిషాలో విస్తారంగా సహజ వనరులున్నప్పటికీ ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారని మోది అన్నారు. బిజెడి పాలనలో ఒడిషా ఖనిజాలు, సంస్కృతికి భద్రత లేదని ఆరోపించారు. ఈరోజు మోది పశ్చిమ బెంగాల్ లోని ఝూర్ గ్రామ్, తమ్ లుక్ లలో జరిగే సభల్లో పాల్గొంటారు. బిజెడి అధినేత, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఈరోజు భువనేశ్వర్ లో తమ పార్టీ అభ్యర్థుల తరఫున రోడ్ షో నిర్వహించి ఎన్నికల ప్రచారం చేస్తారు.

ఎన్.ఎస్.డి.

REV. IRAN HELICOPTER CRASH.

ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైస్ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. ఆయనతో పాటుగా విదేశాంగ మంత్రి హుస్సేన్ అమీర్ Abdollahian ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కూలిపోయిన ప్రదేశంలో వారు జీవించి వున్నారనేందుకు ఎటువంటి ఆనవాళ్లు లేవని ఇరాన్ దేశ టెలివిజన్ తెలిపింది. ఆ దేశ ఉత్తరాన భారీ పొగ మంచు కారణంగా నిన్న మధ్యాహ్నం హెలికాప్టర్ హార్డ్ ల్యాండింగ్ చేసింది. అధ్యక్షుడు రైస్ Azerbaijan పర్యటన తర్వాత ఇరాన్ కు తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

ఎన్.ఎస్.డి.

PM - IRAN PREZ

ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ ఇబ్రహీం రైస్ మృతి పట్ల తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. భారత్ ఇరాన్ ల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి ఆయన చేసిన కృషి గుర్తుంటుందని తన సోషల్ మీడియా పోస్ట్ ద్వారా పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో ఇరాన్ కు భారత్ అండగా ఉంటుందని ప్రధానమంత్రి అన్నారు.

ఎన్.ఎస్.డి

JAI SHANKER - IRAN's PRESIDENT CONDOLENCE.

హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ ఇబ్రహీం రైసీ, ఆ దేశ విదేశాంగ మంత్రి అమీర్ అబ్దుల్లాహిన్ మృతి పట్ల మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ సంతాపం వ్యక్తం

చేశారు. ఈ ప్రమాద వార్త విని తను తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఈ సంవత్సరం జనవరిలో వారితో సమావేశాన్ని డాక్టర్ జయశంకర్ గుర్తు చేసుకున్నారు.

ఎన్.ఎస్.డి.

PM-INTERVIEW.

కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్నదని బిజెపి సీనియర్ నాయకులు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. డిడి న్యూస్ కు ఒక ఇంటర్వ్యూ ఇస్తూ బిఆర్ అంబేద్కర్ అన్నా, ఒక టీ అమ్ముకునే వ్యక్తికి ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఇచ్చిన రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన రాజ్యాంగ సభ సభ్యులు అన్నా తనకు అపారమైన గౌరవం ఉందని తెలిపారు . తన దృష్టిలో రాజ్యాంగం ప్రభుత్వానికి దారి చూపే దీపమని మోదీ అన్నారు. ఒడిశా ,జార్ఖండ్, బీహార్ బెంగాల్, తూర్పు ఉత్తరప్రదేశ్ వంటి ప్రాంతాలు దేశానికి ప్రగతి రథం గా మారుతాయని ఆయన తెలిపారు. ఈనాడు నారీశక్తికి ఎన్నడూ లేనన్ని గొప్ప అవకాశాలు ఉన్నాయని, ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చే శక్తి ఉన్నదని చెప్పారు. మైనారిటీలకు వ్యతిరేకంగా తాను ఎలాంటి మాట అనలేదని మోదీ ఒక న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు.

NSD

Telangana Cabinet

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరుగుతుంది. అత్యవసర అంశాలపైనే చర్చించాలన్న షరతు విధిస్తూ ఎన్నికల సంఘం మంత్రిమండలి సమావేశానికి అనుమతి ఇచ్చిన కొద్ది గంటల్లో నేటి

సమావేశం నిర్వహణకు నిర్ణయించారు. నిజానికి మంత్రి మండలి సమావేశం నిన్న జరగాల్సి ఉండగా ఎన్నికల సంఘం అనుమతి రాలేదు. కీలకమైన అంశాలు ఎజెండాలో ఉన్నాయని, చర్చకు అనుమతించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ను కలిసి అనుమతి కోరతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొన్న శనివారం చెప్పారు. నేటి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కు రాష్ట్ర విభజన సందర్భంగా కేటాయించిన భవనాలు, ఇతర అంతర్రాష్ట్ర అపరిష్కృతాంశాలపై చర్చ జరగవచ్చు. కాళేశ్వరం ప్రాజెక్టు, కొత్త విద్యా సంవత్సరం,ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక, రైతు రుణమాఫీ తదితర అంశాలపై కూడా నేటి మంత్రి మండలి సమావేశం చర్చించే అవకాశం ఉంది. ఈ సమావేశానికి అనుమతిస్తూ ఎన్నికల సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమార్ కి నిన్న లేఖ పంపారు. జూన్ 4వ తేదీ లోగా అమలుపరచవలసిన ముఖ్యమైన అత్యవసర అంశాల్లో మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని ఆ లేఖలో షరతు విధించారు.

NSD

KERALA RAIN

కేరళలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. Pathanamthitta, Alappuza, kottayam, idduki జిల్లాల్లో భారత వాతావరణ శాఖ ఈరోజు రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాల కారణంగా తిరువనంతపురం, కొల్లం, ఎర్నాకులం జిల్లాలో ఆరెంజ్ హెచ్చరిక జారీ చేయగా ఇతర జిల్లాలో yellow అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 23 తేదీ వరకు వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. కంట్రోల్ రూమ్ లను తెరిచారు. లక్షదీప్ దీవుల్లో బలమైన గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. కేరళ, లక్షద్వీప్ తీర ప్రాంతంలో మత్స్యకారులను  చేపల వేటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇదిలా ఉండగా

నైరుతి రుతుపవనాలు మాల్దీవ్స్, దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రంలో ప్రవేశించాయి. ఈ నెల 31వ తేదీన కేరళలో ప్రవేశించే అవకాశం ఉన్నదని ఆ శాఖ తెలిపింది.

ఎన్.ఎస్.డి

REV. J& K SCORCHING HEAT.

జమ్మూలో ఈ ఎండాకాలంలో అత్యధికంగా నిన్న 41.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. ఈనెల 27వ తేదీ వరకు ప్రధానంగా పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా తీవ్రమైన వేడి వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జమ్మూ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ జమ్ములోని సమ్మర్ జోన్స్ లో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు గుర్తింపు పొందిన పాఠశాలలకు వేళల్ని మార్చింది.

ఎన్.ఎస్.డి.

**FIFTH PHASE ELECTION (11 AM)**

Voting is in progress for the fifth phase of Lok Sabha elections. Moderate polling has been reported so far from different constituencies. Forty-nine Parliamentary Constituencies spread over six States and two Union Territories are being covered in this phase. These include, 14 seats in Uttar Pradesh, 13 in Maharashtra, seven in West Bengal, five each in Odisha and Bihar, three in Jharkhand along with one each in Union Territories of Jammu and Kashmir and Ladakh. Polling is also taking place in Odisha for the second phase of assembly elections for 35 Constituencies.

Voting started at 7 this morning and will conclude at 6 in the evening. Our correspondents touring different constituencies report long queues of voters at different polling booths. Special enthusiasm is seen among youth and women voters.

Six hundred and ninety-five candidates are in the fray in this phase. The prominent candidates whose fate is being decided today include BJP leaders and Union Ministers Rajnath Singh, Piyush Goyal and Smriti Irani,

Congress leaders Rahul Gandhi and KL Sharma, Omar Abdullah of the National Conference, and Chirag Paswan of LJP (Ram Vilas).

The Election Commission has made all arrangements for smooth and transparent polling. Over 9 lakh 47 thousand officials have been deployed across 94 thousand 732 polling stations. Facilities like water, sheds, ramps, volunteers and wheelchairs are available at the polling stations.

So far polling for 379 Parliamentary Constituencies across 23 States and Union Territories has concluded, recording a total voter turnout of nearly 67 per cent. <><><>

**PM- VOTE APPEAL**

Prime Minister Narendra Modi appealed to the voters who are voting today to cast their votes and create a new record of voting. In a social media post, Mr. Modi specifically urged women and young voters to exercise their constitutional rights in the festival of democracy. In the fifth phase of the Lok Sabha Election 2024 today, polling is underway in 49 Lok Sabha constituencies spread over six states and two union territories.

**POLL CAMPAIGNING**

Campaigning has intensified for the remaining two phases of Lok Sabha elections. Senior political leaders are crisscrossing the states by holding public meetings and road shows to garner support for their parties.

Prime Minister and senior BJP leader Narendra Modi is holding multiple rallies in Odisha and West Bengal today.

In Odisha, Mr Modi led a two km long roadshow in the holy town of Puri in Odisha. He also addressed public meeting at industrial town of Angul. Mr Modi said, people in Odisha are suffering from poverty despite the state being rich with natural resources. He alleged that Odisha's minerals and culture are not safe under BJD rule.

Later in the day, the Prime Minister will address public meetings at Jhargram and Tamluk in West Bengal.

Samajwadi Party Chief Akhilesh Yadav is scheduled to address three public meetings at Domariyaganj, Sant Kabir Nagar and Basti in Uttar Pradesh.

**REV. IRAN HELICOPTER CRASH**

Iranian President Ebrahim Raisi died in a helicopter crash. Iran state TV said, there is no sign of life at the crash site of the helicopter that was carrying President Raisi and Iranian Foreign Minister Hossein Amir-Abdollahian. The helicopter made a hard landing yesterday afternoon after it got into difficulties in heavy fog in the north of the country. President Raisi was travelling back to Iran following a visit to Azerbaijan when his helicopter came down.

**PM - IRAN PREZ**

Prime Minister Narendra Modi has said that he is deeply saddened and shocked by the tragic demise of the President of Iran Dr. Seyed Ebrahim Raisi. In a social media post, Mr Modi said, his contribution to strengthening India-Iran bilateral relationship will always be remembered. The Prime Minister said, India stands with Iran in this time of sorrow.

**JAISHANKAR- IRAN'S PRESIDENT CONDOLENCE**

Minister of External Affairs Dr. S Jaishankar expressed grief over the demise of Iran’s President Dr Ebrahim Raisi and Foreign Minister Hossein Amir-Abdollahian in a helicopter crash. In his condolence message, Dr. Jaishankar said that he is deeply shocked to hear the news of the accident. Dr. Jaishankar also recalled his meetings with them, most recently in January this year. The Minister said that India stands with the people of Iran at the time of this tragedy.

**PM - INTERVIEW**

Prime Minister and Senior BJP leader Narendra Modi has alleged that Congress have insulted the Indian Constitution from time to time. In an interview with DD News, Mr Modi said, he has utmost respect for B R Ambedkar and the members of the Constituent Assembly who formulated such a constitution which gave a chance to a tea-seller to become the Prime Minister.

He said, for him the Constitution is the guiding light to run the government. Mr Modi said, the eastern part of the country, like Odisha, Jharkhand, Bihar, Bengal and eastern Uttar Pradesh, will become the

growth engine of the country. He said, today, the potential of India's Nari Shakti is ever-increasing and they have the potential to completely transform an economy.

Mr Modi also gave an interview to a News agency and said, he has not spoken a word against minorities. However he is against the what he called vote bank politics of Congress. Mr Modi said, the Constitution makers of India, including Babasaheb Ambedkar and Pandit Jawaharlal Nehru have decided that reservation will not be given on the basis of religion.

**TELANGANA CABINET**

The Telangana state Cabinet is likely to meet at 3 pm today under the chairmanship of Chief Minister A. Revanth Reddy in Hyderabad. This was decided hours after the Election Commission of India (ECI) gave its nod yesterday on the condition that it takes decisions only on issues of an urgent nature.

Chief Minister Revanth Reddy had said on Saturday that he will lead a delegation of ministers to Chief Election Commissioner Rajiv Kumar to seek his permission for discussing crucial issues that were on the agenda. It was expected to take a call on the buildings allotted to Andhra Pradesh besides other pending inter-state issues. It was also to discuss the new academic year, Kaleshwaram project, the Kharif action plan, and farmer loan waiver among others. ECI joint secretary Avinash Kumar sent a letter to chief secretary A. Santhi Kumari yesterday stating that the poll panel had allowed the government to conduct the cabinet meeting on the condition that it only takes decisions on emergency time-bound issues that had to be implemented before June 4. The ECI also stated that no state government officer, who was involved in the conduct of the Lok Sabha elections, should be called for the meeting.

**KERALA RAIN**

Heavy rain continues to lash across Kerala. Red alert is issued in Pathanamthitta, Alappuzha, Kottayam and Idukki districts today.

Thiruvananthapuram, Kollam and Ernakulam districts are on orange alert for heavy rain and other districts are on yellow alert. Heavy rain is expected to continue in the state till 23rd of this month. Control rooms are opened. Shutters of major dams are being raised. Hilly regions of the State are in high alert.

All islands of Lakshadweep are also witnessing heavy rain and strong winds. Fisherfolks are warned from venturing into the sea in the Kerala and Lakshadweep coasts.

Meanwhile, Met dept informed that monsoon has reached the Maldives, South Bay of Bengal and Andaman Sea. It is predicted to reach Kerala by May 31st.

**REV. J&K-SCORCHING HEAT**

With no respite from the scorching heat in the region, the temperature in Jammu was yesterday recorded as seasons' highest at 41.8 degrees Celsius. Akashvani Jammu Correspondent reports that the MeT department has predicted no significant weather activity till May 27 in the region and the weather will mainly remain dry in the region from today to 27th May.

Meanwhile, in view of the extreme hot weather conditions, the Directorate of School Education, Jammu has changed the school timing in Summer Zones of Jammu Division. All the Government as well as Private (recognized) schools up to Higher Secondary level falling in Summer Zones of Jammu Division shall observe school timing from 8 AM to 12 Noon with effect from today. However, the upward trend in the temperatures has prompted the local residents to seek early summer vacation in the schools of their wards.